batukammanews.com
TEL/2019/78873
# బతుకమ్మ
తాజా వార్తల సద్దిమూట
27 ఆగస్టు 2026
గురువారం

## ఎస్సీ, ఎస్టీ కమ్యూనిటీ హాళ్ల ఏర్పాటుకు ప్రత్యేక చొరవ

### మంత్రి అడ్లూర్ లక్ష్మణ్‌ను కలిసిన ఎమ్మెల్యే మదన్ మోహన్

ఎల్లారెడ్డి, బతుకమ్మ :ఎల్లారెడ్డినియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమం, సామాజిక అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.

04





02

# ఘనంగా మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలు

### కులమతాలకు అతీతంగా ఐక్యంగా ముందుకు సాగాలి

### గంగా జమునా తహజీబ్‌ను కాపాడాలి

### ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : నిజామాబాద్ పట్టణంలో మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఖిలా రోడ్డు నుంచి ప్రారంభమైన మిలాద్ ఉన్ నబీ ర్యాలీ ఉత్సాహభరితంగా కొనసాగగా, అనంతరం ఖిలా రోడ్డు, నెహ్రూ పార్క్‌లో ఏర్పాటు చేసిన సభలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ గార్లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపిన షబ్బీర్ అలీ, మహేష్ కుమార్ గౌడ్‌లు మహమ్మద్ ప్రవక్త బోధించిన ప్రేమ, శాంతి, సోదరభావం, మానవత్వం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ మనిషిని మనిషిగా గౌరవించడం, ప్రేమించడం, కష్టాల్లో ఒకరికొకరు అండగా నిలవడమే నిజమైన మానవత్వం అని అన్నారు.కులం, మతం, ప్రాంతం పేరుతో మనుషుల మధ్య విభేదాలు సృష్టించుకోవద్దని ఆయన పిలుపునిచ్చారు.తెలంగాణ సమాజం ఎప్పటి నుంచో కులమతా లకు అతీతంగా కలిసి జీవించే గొప్ప సంస్కృతిని కలిగి ఉందని, ఈ సామరస్యాన్ని భవిష్యత్ తరాలకు కూడా అందించా ల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ప్రవక్త మహమ్మద్ చూపిన శాంతి, కరుణ, సహనం,సోదర భావం మార్గంలో సమాజం ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ సెక్యులర్ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసే పార్టీ అని షబ్బీర్ అలీ అన్నారు. కులం, మతం, భాష, ప్రాంతం అనే తేడాలు లేకుండా ప్రతి ఒక్కరినీ సమానంగా గౌరవించడం కాంగ్రెస్ పార్టీ విధానమని తెలిపారు.

### ఇంటి ఆడబిడ్డగా వధువు మెడలో

## తాళి కట్టిన కల్వకుంట్ల కవిత

### ముదిరాజ్ సంప్రదాయం ప్రకారం

### ఆడబిడ్డగా వివాహం జరిపించిన కవిత



రంగారెడ్డి, బతుకమ్మ :తెలంగాణ రక్షణ సేన నాయకుడు తన వివాహం పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత చేతుల మీదుగా జరగాలని ఆకాంక్షించాడు. తన ఇంటి ఆడబిడ్డ హోదాలో ఉండి పెళ్లి చేయాలని కోరాడు. ముదిరాజ్ సంప్రదాయం ప్రకారం పెళ్లికూతురు మెడలో తాళి కట్టాలని కోరాడు. పార్టీ నాయకుడి ఆకాంక్షను గౌరవించి ముదిరాజ్ ఇంటి ఆడబిడ్డగా మారి ఆ నాయకుడి ఆకాంక్షను నెరవేర్చారు కల్వకుంట్ల కవిత. ఈ వేడుకకు ఈసీఐఎల్ - కీసర క్రాస్ రోడ్డులో ఆరాధ్య కన్వేషన్ వేదికగా నిలిచింది.యాదాద్రి భువనగిరి జిల్లా గూడూరు గ్రామానికి చెందిన బాషబోయిన బాలప్రసాద్ తెలంగాణ రక్షణ సేన నాయకుడు. తెలంగాణ జాగృతిలోనూ క్రియాశీలంగా పని చేశాడు. బాలప్రసాద్ కు సీతాఫల్ మండికి చెందిన శివానితో వివాహం నిశ్చయం అయింది.బుధవారం ఉదయం బాలప్రసాద్ - శివాని వివాహ ముహూర్తం కాగా తనకు అక్కాచెల్లెళ్లు లేకపోవడంతో బాలప్రసాద్ కోరిక మేరకు వారి ఇంటి ఆడబిడ్డగా కవిత వ్యవహరించారు. ముదిరాజ్ కులాచారం ప్రకారం వరుడు వధువుకు తాళి కట్టే ముందు ఆడపడుచుతో పసుపు కొమ్ముతో మూడు ముళ్ళు వేయిస్తారు.

02



## ఎథిక్స్ కమిటీపై రాజకీయ కక్ష సాధింపు ఆరోపణలు

- ఎథిక్స్ కమిటీ ముఖ్యమంత్రికి, మంత్రులకు, అధికార పార్టీ ఎమ్మెల్యేలకు వర్తించదా?
- ఎథిక్స్ కమిటీ విచారణ మొదలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోనే ప్రారంభించాలి
- ఫిరాయింపులను కప్పిపుచ్చుకోవడానికే ప్రతిపక్ష సభ్యులపై కుట్రలు, అక్రమ వేధింపులు
- కాంగ్రెస్ పార్టీ నేతలే మీపై, మీ కుటుంబ సభ్యులపై మీ మంత్రులపై, ఎత్తిచూపుతున్న అవినీతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపే దమ్ముందా? రేవంత్ సర్కార్‌కు మాజీ మంత్రి వేముల సవాల్

05



## భీమ్‌గల్ గుంతల పూడ్చివేత

భీమ్ గల్, బతుకమ్మ ఇటీవలే కురిసిన వర్షాల కారణంగా భీమ్ గల్ పట్టణంలో ఏర్పడ్డ నీటి గుంతలను బుధవారం పూడ్చివేశారు. మున్సిపల్ ఆధ్వర్యంలో చైర్మన్, కమిషనర్ల ఆదేశానుసారం పట్టణంలోని కూరగాయల మార్కెట్, పాత బస్టాండ్, కొత్త సంత వద్ద ఏర్పడ్డ నీటి గుంతల్లో కంకర చిప్స్ వేయించి బ్లేడ్ ట్రాక్టర్ తో చదును చేయించారు.ఈ తాత్కాలిక చర్యలు చేపట్టడం ద్వారా వాహనదారులకు, పాదాచారులకు ఏర్పడ్డ ఇబ్బంది తొలగిపోయింది.



# ఘనంగా మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలు







తెలంగాణలో ప్రతి పౌరుడు ప్రశాంతంగా, గౌరవంగా జీవించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సమాజం లోని అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ఖిలా రోడ్డు నుంచి ప్రారంభమైన ర్యాలీలో పెద్ద సంఖ్యలో వేలాది గా ,ముస్లిం సోదరులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, నుడచైర్మన్ కేశ వేణు,శేఖర్ గౌడ్, నరాల రత్నాకర్ , జావిద్ అక్రమ్, కూద్దూస్, హారున్, కార్పొరేటర్లు సజ్జాద్ రహీల్, నయీమ్ షారాన్, అబ్దుల్ కరీం, అబుద్ బీన్ హందన్, అన్వార్, మొహమ్మద్ అహ్మద్, కో ఆప్షన్ మెంబెర్ మహేందర్ సింగ్, ఆసిఫ్, వహీద్, మీలాద్ కమిటీ అధ్యక్షులు ష?యైబ్ రజా, మహమ్మద్ అబ్బు రజా, రషీద్ రాజా, ముజహిద్ ఖాన్, పాప ఖాన్, జావీద్ ఖాన్, కయ్యుమ్, షబ్బీర్ రాజ్జాక్, జఫర్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మొయిన్, సమీ, రియాజుదిన్, సఫ్థర్, అఫ్రోజ్ ఖాన్, సాదిక్ సోహైల్, షైక్ మహబూబ్, పర్వేజ్, ఈసా,మత పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతిని ధులు, యువజన నాయకులు, కార్యకర్తలు, వివిధ వర్గాల ప్రజలు పాల్గొన్నారు

# బీసీ మంత్రిని తొలగిస్తే...

**మరో బీసీ నేతకు మంత్రి పదవి..?**

**కాంగ్రెస్ వర్గాల్లో జోరుగా చర్చ**

**ఆమాత్యులు లేని జిల్లా కు ఇవ్వాలని డిమాండ్**

**కొత్త వారికీ అవకాశం అంటూ జోరుగా ప్రచారం**

హైదరాబాద్ , బతుకమ్మ :రాష్ట్ర రాజకీయాల్లో మంత్రి పదవుల మార్పుపై చర్చ జరుగుతున్న నేపథ్యంలో బీసీ సామాజికవర్గానికి చెందిన మరో నేతకు అవకాశం దక్కుతుందనే ప్రచారం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేపుతోంది.ఒక బీసీ మంత్రిని కేబినెట్ నుంచి తొలగించే పరిస్థితి వస్తే, అదే సామాజికవర్గానికి చెందిన మరో నేతకు మంత్రి పదవి ఇవ్వాలనే ఆలోచన హైకమాండ్ స్థాయిలో ఉన్నట్లు అధికార పార్టీ వర్గాల్లో ముచ్చట్లు వినిపిస్తున్నాయి.ఇటీవల రాష్ట్రం లోమంత్రి కొండా సురేఖ కూతురు సీఎం రేవంత్ రెడ్డి ని టార్గెట్ చేయడం, దాన్ని మంత్రి ఖండించిన పార్టీ సీరియస్ గా తీసుకుంది. అలాగే మరో నెత చెన్నారెడ్డి లోకల్ ఏమ్మెల్యే పై చేసిన వాఖ్యలు కలకలం రేపాయ్. ఇద్దరు నేతలు పార్టీ క్రమశిక్షణ కమిటీకి వివరణ ఇచ్చారు. కానీ క్రమశిక్షణ కమిటీ మంత్రి కొండా సురేఖ తోపాటు, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి పై వేటు వేయాలని పీసీసీ కి, ఏఐసీసీకి సిపారసు చేసింది. ఈ నేపథ్యం లో ఇద్దరు నేతలు పదవులు కోల్పోవడం కాయమైంది. ఈ కారణంగా మంత్రి వర్గం పునర్ వ్యవస్తీకరణ పై చర్చలు జరుగుతున్నాయి.

అయితే బీసీ మహిళా కు ఉన్న పదవి ఆ సామజిక వర్గం కు కేటాయించాలని డిమాండ్ వినిపిస్తుంది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ లో కొండ సురేఖ మినహా బీసీ ఏమ్మెల్యే ఐనా మహిళా లు లేరు. ఎమ్మెల్సీ గా విజయశాంతి ఉన్నారు. ఆమెను పార్టీ లో చేర్చు కున్నప్పుడు మంత్రి పదవి ఆఫర్ ఉందని సమాచారం. ఒక వేల బీసి లకే మంత్రి పదవి అంటే దానం నాగేందర్, నవీన్ యాదవ్ ల పేర్లతో పాటు వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేరు కూడా చర్చలోకి వస్తున్నట్లు స్థానిక రాజకీయ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. వివాదాలకు దూరంగా ఉంటూ, పేద ప్రజలకు ఇబ్బంది కలిగితే తనకు వచ్చిన కష్టంగా భావించి వారి సమస్యల పరిష్కారానికి ముందుండే నేతగా ఆయనకు గుర్తింపు ఉందని అనుచరులు చెబుతున్నారు.

బలహీన వరాల మహిళా లకే మంత్రి పధవి ఇవ్వాలంటే విజయశాంతి ని మంత్రి పదవి వరించడం ఖాయం అని కానీ పరిస్థితి లో మహిళా కమిటీ చైర్పర్సన్ గద్వాల విజయలక్ష్మి, మాజీ ఏమ్మెల్యే ఆకుల లలిత, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలి పేరు పరిగణలోకి తీసుకునే అవకాశం లేకపోలేదు.

ఇటీవల అజహారుద్దీన్ ను మంత్రి గా చేసిన ఫార్ములా అమలు చేస్తారు అని కూడా చెపుతున్నారు.మంత్రి పదవులు దక్కని జిల్లాలకు పరిగణలోకి తీసుకుంటే ప్రస్తుత ఖనిజా అభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్ పేరు నిజామాబాద్ జిల్లా నుంచి బలంగా వినిపిస్తుంది.

బీసీ వర్గానికి చెందిన వారికీ మంత్రి పదవి ఇస్తే, బీసీలకు ప్రాధాన్యత ఇస్తున్నామనే సంకేతాన్ని హైకమాండ్ ఇవ్వగలదనే అభిప్రాయం కూడా కొందరు వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.గత అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ డిక్లరేషన్ కు రాహుల్ గాంధీ కామారెడ్డి లో హామీ ఇచ్చి అమలు చేయలేదు అనే అపవాదు ఉంది.అయితే ఇవన్నీ ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్న చర్చలు, ఊహాగానాలే తప్ప అధికారికంగా ఎలాంటి నిర్ణయం వెలువడలేదు. మంత్రి పదవుల మార్పు, కొత్తగా ఎవరికి అవకాశం దక్కుతుందనే అంశంపై అధిష్ఠానం నుంచి స్పష్టత రావాల్సి ఉంది. సాగుతున్న ఈ రాజకీయ ముచ్చట్లు ఎంతవరకు నిజమవుతాయో.. భవిష్యత్‌లో అధిష్ఠానం తీసుకునే నిర్ణయంతోనే తేలనుంది.

# సెల్ ఫోన్ చోరీలతో బ్యాంక్ ఖాతాలు ఖాళీ

**సరికొత్త 'హైబ్రిడ్ సైబర్ ఫ్రాడ్' పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్**

హైదరాబాద్, బతుకమ్మ :నగర పరిధిలో సాంప్రదాయ జేబుదొంగతనాలకు ఆధునిక సైబర్ నేరాలను జోడించి అమాయకుల బ్యాంక్ ఖాతాలను ఖాళీ చేస్తున్న సరికొత్త హైబ్రిడ్ సైబర్ ఫ్రాడ్ ముఠాల పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ హెచ్చరించారు. ముఖ్యంగా సీనియర్ సిటిజన్లు, సాంకేతిక పరిజ్ఞానం తక్కువగా ఉన్న అమాయకులను లక్ష్యంగా చేసుకుని ఈ ముఠాలు వ్యవస్థీకృతంగా దోపిడీకి పాల్పడుతునట్లు తమ విచారణలో బయటకు వచ్చిందని ఆయన తెలిపారు. ఈ తరహా నేరాలపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ విభాగం జరిపిన దర్యాప్తులో ముగ్గురు నిందితులను ఇప్పటికే అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి 5 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకుంది.

ఈ ముఠాలు ఒక పక్కా వ్యూహం ప్రకారం వివిధ దశల్లో నేరాలకు పాల్పడుతున్నాయి. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, రద్దీగా ఉండే ఆర్టీసీ బస్సులు, బహిరంగ ప్రదేశాలలో స్మార్ట్‌ఫోన్లు వాడుతున్న వృద్ధులు, అమాయకులను వీరు మొదట గుర్తిస్తారు. బాధితులు ఫోన్ వాడుతున్నప్పుడు వారు ఏ విధంగా స్క్రీన్ లాక్ (ఞఫవతీఅ /ౡ×చీ /ౡఋంంషశీతీఀ) ఓపెన్ చేస్తున్నారో వెనుక నిలబడి చాలా నిశితంగా గమనిస్తారు. ఆ తర్వాత అదును చూసి బాధితుల దృష్టి మరల్చి జేబులు లేదా బ్యాగుల నుంచి మొబైల్ ఫోన్లను చోరీ చేస్తారు.

ఒకవేళ ఫోన్ లాక్ అయి ఉండి, పాస్‌వర్డ్ వారికి తెలియకపోతే వీరు అత్యంత చాకచక్యంగా "సోషల్ ఇంజనీరింగ్" నాటకాలకు తెరలేపుతారు. బాధితుడు తన పోయిన ఫోన్‌కు కాల్ చేయగానే నిందితులు లిఫ్ట్ చేసి, తాము బస్సు కండక్టర్ లేదా డ్రైవర్ అని, ఫోన్ బస్సులో దొరికిందని, వచ్చే స్టాప్‌లో ఇచ్చేస్తామని నమ్మిస్తారు. ఆ తర్వాత వివరాలు సరిచూడాలనే నెపంతో బాధితుడితోనే స్క్రీన్ లాక్ పాస్‌వర్డ్ చెప్పించుకుంటారు. మరికొన్ని సందర్భాల్లో రోడ్డుపై ఫోన్ దొరికిందని, వేరొకరు కూడా ఆ ఫోన్ తమదే అని క్లెయిమ్ చేస్తున్నారని చెబుతూ.. ఫోన్ మీదే అని రుజువు కావాలంటే స్క్రీన్ పాస్‌వర్డ్ చెప్పాలని నమ్మించి అన్‌లాక్ వివరాలు రాబడతారు.

ఫోన్ అన్‌లాక్ అవ్వగానే నిందితులు ఫోన్ గ్యాలరీ, నోట్స్, మెసేజ్‌లు, వాట్సాప్ చాట్‌లను పూర్తిగా జల్లెడ పడతారు. ప్రజలు సాధారణంగా గ్యాలరీలో భద్రపరుచుకునే డెబిట్/క్రెడిట్ కార్డుల ఫోటోలు, ఆధార్, పాన్ కార్డులు, బ్యాంక్ పాస్‌బుక్ వివరాలు, నోట్స్ యాప్‌లో రాసుకున్న పిన్‌లను సేకరిస్తారు. చోరీ చేసిన సిమ్ కార్డు నేరగాళ్ల చేతిలోనే ఉండటంతో, ఫోన్‌లోని యూపీఐ (ౡష్ట్రశీఅపూవ, +శీశీస్త్రశ్రీవ ౡఋఎ,ౡఋవ్ఎ) బ్యాంకింగ్ యాప్స్ ఓపెన్ చేసి, వచ్చే ఓటీపీల ద్వారా నెట్ బ్యాంకింగ్ పాస్‌వర్డ్‌లను, యూపీఐ పిన్‌లను రీసెట్ చేస్తారు. అనంతరం క్షణాల వ్యవధిలో బాధితుల ఖాతాల నుంచి నగదును వేరే ఖాతాలకు బదిలీ చేస్తారు. పోలీసులకు చిక్కకుండా ఉండేందుకు ఈ డబ్బును నేరుగా వ్యక్తిగత ఖాతాల్లోకి వేసుకోకుండా, వివిధ ఆన్‌లైన్ గేమింగ్ ప్లాట్‌ఫారమ్‌లు, డిజిటల్ వాలెట్లు మరియు కమీషన్ ఆశచూపి సేకరించిన మ్యూల్ అకౌంట్ల ద్వారా నగదును మళ్లించి చివరకు డ్రా చేసుకుంటున్నారు.

ఇది కేవలం సాధారణ జేబుదొంగతనం మాత్రమే కాదు, పక్కా వ్యవస్థీకృత సైబర్ నెట్‌వర్క్. ఈ గ్యాంగ్‌లో రద్దీ ప్రదేశాలలో బాధితులను గుర్తించేవారు ఒకరైతే, ఫోన్లు చోరీ చేసేవారు మరికొందరు ఉంటారు. స్క్రీన్ లాక్ పిన్‌లను కనిపెట్టడం, ఫోన్‌లో మాయమాటలు చెప్పి పాస్‌వర్డ్‌లు లాగడం కోసం ఒక విభాగం పనిచేస్తుంటే, బ్యాంకింగ్ యాప్స్ హ్యాక్ చేసి నగదు బదిలీ చేసేందుకు ప్రత్యేకంగా సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు. ఇక చివరగా గేమింగ్ యాప్స్, మ్యూల్ అకౌంట్ల ద్వారా నిధులను మళ్లించి క్యాష్ చేసుకునేందుకు ప్రత్యేక నెట్‌వర్క్ బాధ్యతలు నిర్వహిస్తోంది.

ఈ సరికొత్త హైబ్రిడ్ సైబర్ ముఠాల బారిన పడకుండా ఉండేందుకు ప్రజలందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. మీ ఫోన్ పోయినప్పుడు ఎవరైనా లిఫ్ట్ చేసి కండక్టర్‌నని చెప్పినా లేదా ఫోన్ తిరిగి ఇచ్చేస్తామని నమ్మించినా.. ఎట్టి పరిస్థితుల్లోనూ మీ మొబైల్ స్క్రీన్ లాక్ పిన్, పాస్‌వర్డ్ లేదా బ్యాంకింగ్ ఓటీపీలను ఫోన్‌లో చెప్పకూడదు. ఏటీఎం/డెబిట్ కార్డు ఫోటోలు, సీవీవీ (జఙఙ), నెట్ బ్యాంకింగ్ పాస్‌వర్డ్‌లు, బ్యాంక్ పాస్‌బుక్ కాపీలు, ఆధార్/పాన్ కార్డుల ఫోటోలను ఎప్పుడూ మొబైల్ గ్యాలరీలో గానీ, నోట్స్ యాప్‌లో గానీ భద్రపరుచుకోకూడదు.

ఒకవేళ ఫోన్ పోయినట్లయితే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే సంబంధిత టెలికాం సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించి సిమ్ కార్డును తక్షణమే బ్లాక్ చేయించాలి. అలాగే వెంటనే మీ బ్యాంక్ కస్టమర్ కేర్‌కు కాల్ చేసి నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, యూపీఐ సేవలను తాత్కాలికంగా ఫ్రీజ్ చేయించాలి. కేంద్ర ప్రభుత్వానికి చెందిన అధికారిక పోర్టల్ ఙఙఙ.ఎవఱతీ.స్త్రశీజ.ఱఅ లో మీ మొబైల్ ×వీజు× నంబర్ నమోదు చేసి ఫోన్‌ను వెంటనే బ్లాక్ చేయించాలి. ఒకవేళ ఖాతా నుంచి డబ్బులు కట్ అయినట్లు గుర్తిస్తే వెంటనే జాతీయ సైబర్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 కు కాల్ చేయాలి లేదా ఙఙఙ.ఎఎవతీఎతీఱఎవ.స్త్రశీజ.ఱఅ లో ఫిర్యాదు నమోదు చేయాలి. ముఖ్యంగా ఇంట్లోని యువత తమ కుటుంబాల్లోని సీనియర్ సిటిజన్లు, వృద్ధులకు ఈ తరహా సరికొత్త నేరాల పట్ల అవగాహన కల్పించి, వారు ప్రయాణాల్లో ఫోన్లు వాడేటప్పుడు అప్రమత్తంగా ఉండేలా చూసుకోవాలి అని తెలిపారు.

## ఇంటి ఆడబిడ్డగా వధువు మెడలో తాళి కట్టిన కల్వకుంట్ల కవిత



వారి సంప్రదాయం ప్రకారం కవిత గౌరీ పూజలో పాల్గొని వధువు శివాని మెడలో పసుపు కొమ్ముదారంతో మూడుముళ్లు వేశారు. ఉంగరపు వేలుకు ప్రదానపు ఉంగరం తొడిగారు. ఒడిబియ్యం పోసి పెళ్లి కుమార్తెను ఆశీర్వదించారు. అనంతరం బాలప్రసాద్ శివాని మెడలో మంగళసూత్ర ధారణ చేశారు. ఈ వేడుకలో బాలప్రసాద్ తల్లిదండ్రులు స్వరూప – బాలకృష్ణ, సోదరుడు నాగరాజు, తెలంగాణ రక్షణ సేన నాయకులు పాల్గొన్నారు.

# మోడీ గ్రాఫ్ పెంచడం కోసం ఆర్ ఎస్ ఎస్ కుట్రలు

**దేశాల మధ్య యుద్ధాలు–ప్రజల మధ్య మత కలహాలకు కుట్రలు**

**అమరవీరుల ఆశయ సాధన కోసం బలమైన విప్లవోధ్యమాలను నిర్మిద్దాం**

**సోషలిస్ట్ విప్లవం సాధించడమే మన లక్ష్యం**

**సీపీఐ(ఎం. ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు వి ప్రభాకర్**

సిరికొండ, బతుకమ్మ :పడిపోతున్న ప్రధాని మోడీ గ్రాఫ్ ను పెంచడం కోసం ఆర్ ఎస్ ఎస్ కుట్రలు పన్నుతున్న దని అందులో భాగమే దేశాల మధ్య యుద్ధాలు–ప్రజల మధ్య మత కలహాలకు కుట్రలకు ఎత్తుగడలు వేస్తున్నారని సీపీఐ(ఎం. ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర సెక్రటేరి యట్ సభ్యులు వి.ప్రభాకర్ తీవ్రంగా విమర్శించారు. బుధవారం మండలంలోని గడ్కోల్ గ్రామంలో సిరికొండ, ధర్పల్లి రెండు మండలాల గ్రామ కార్యదర్శులు, సేల్స్ కమిటీ బాద్యులతో జనరల్ బాడీ మీటింగ్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరవీరుల ఆశయ సాధన కోసం బలమైన విప్లవొద్యమాలను నిర్మిద్దామని, సోషలిస్టు విప్లవం సాధించడమే మన లక్ష్యమన్నారు. దేశ ప్రధాని కార్పొరేట్లకు దాసోహం అయి పేదలను, అన్నీ వర్గాల ప్రజల వంచిస్తూ ధగా చేస్తున్నాడాన్నారు. గుజరాత్ వ్యాపారుల లాభలే ముఖ్యంగా ఆదాని, అంబానీ లకు దోచి పెట్టడమే లక్ష్యం గా పని చేస్తున్నాడన్నారు. కార్మికుల హక్కుల కాలరాస్తు ఉన్నచాట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి కార్మికలకు సమ్మె హక్కు లేకుండా చేయడం, ఎవరి మేలు కోసం అని, అది కార్పిరెట్లకు కార్మికులను బానీషా లు మార్చడమే అన్నారు. రైతాంగాన్ని పూర్తిగా బలి చేస్తు వ్యవసాయరంగాన్ని ఆదానికి కట్టబెడుతున్నాడన్నారు. ఎం.ఎస్.పీ చట్టం చేయాలనీ, రైతువ్యతిరేక చట్టాలను రైతులు సంవత్సరం పొడవున డిల్లీ వేదిక గా పోరాడితే కేంద్రం వ్రాత పూర్వకంగా ఇచ్చిన హామీని ఇప్పటికి నెరవేర్చక పోవడం సిగ్గుచెటు అన్నారు. యువకులు ఢిల్లీ వేదిక గా జెన్ జీ ఉద్యమం చేపట్టారని కేంద్రంకు తగిన బుద్ధి చెప్పారన్నారు. దీనితో మోడీ గ్రాఫ్ రోజు రోజు పడిపోతుందన్నారు. కార్యకర్తలు నీటిలో చేపల ప్రజల్లో మమేకం కావాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వల ప్రజావ్యతిరేక విధానాలపై పోరా డాలని ఏఐయుకేఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి రామకృష్ణ అన్నారు. వ్యవసాయ రంగం లో సంక్షోభం తీవ్రంగా ఉంది అని కేంద్రం వ్యవసాయ మోటలకు మీటర్లు పెట్టి ఆదానికి వ్యవసాయ రంగాన్ని కట్టబేడు తున్నారు అన్నా రు. తదనంతరం పోరాటాల ద్వారానే కేంద్ర నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా పోరాడుదామని ఏఐయుకేఎస్ రాష్ట్ర కార్యదర్శి బి దేవరాం అన్నారు. అందుకు అనుగు ణంగా ప్రజలు సిద్ధం కావాలి అని అయన అన్నారు. దేశంలో నిత్యావసర ధరలు పెంచి సామాన్యులకు పెను బారం మోపుతున్నారని పోరాడితేనే మనం బతికేరోజులు ఏర్పడ్డయని అయన అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం. ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీ డివిజన్, మండల నాయకులు ఎం లింబాద్రి, బి బాబన్న, ఆర్ దామోదర్, జీ సాయరెడ్డి, పి రమ, బి కిషోర్, ఇ రమేష్, ఆర్ పుష్పలత, ఎస్ కిశోర్, బి బాల్ రెడ్డి, కే ఆశీష్, డి రాజు, ఎస్ గంగామణి, పి ఎల్లయ్య, ఇ జమున , బి లావణ్య, బి మానస, బి సర్పంచ్, పి ఎల్లయ్య, టీ రామగంగు, ఎస్ రాజేశ్వర్ , ఎస్ కె రఫిక్, ఎస్ కె సాధుల్ల, జీ బబ్లు, ఎల్ గోపి , తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు...

**– మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, ఆయన అనుచరులపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు...**

రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : తగిలేపల్లి మాజీ సర్పంచ్ హత్యకు నిరసనగా మంగళవారం వర్ని మండల కేంద్రంలో మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, మాజీ ఎమ్మెల్యే బాజీ రెడ్డి గోవర్ధన్ దిష్టిబొమ్మ దహనం చేయడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. దీనిని ఖండిస్తూ వర్ని ఎస్సై, రుద్రూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో, ఏసీపీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బుధవారం మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, ఆయన అనుచరులపై తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో ఐదు వర్గాలు ఉన్నాయని ఏవర్గం ఎవరిదో తెలియక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సతమతమవుతున్నారని పేర్కొన్నారు. గత మూడు నెలల కిందట ఎమ్మెల్యే పోచారం శ్రీని




వాస్ రెడ్డిని హత్య చేసిన వ్యక్తి సన్మానించారని గుర్తు చేశారు. ఇతను కాంగ్రెస్ పార్టీ వ్యక్తి అని, బాజిరెడ్డి గోవర్ధన్ కు ఇతనికి ఎటువంటి సంబంధం లేదిన్నారు. కానీ బాజీ రెడ్డి గోవర్ధన్ దిష్టిబొమ్మ దహనం చేసి, ఆయనపై అనుచిత వ్యాఖ్యలు చేశారని తీవ్రంగా మండిపడ్డారు.




కావున పోలీసులు మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, ఆయన అనుచరులపై తగిన చర్యలు తీసుకోవాలని లేని ఎడల వర్ని మండల కేంద్రంలో భారీ ఎత్తున ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కొత్తపల్లి రవి కిరణ్, వినీత్ పటేల్, సుమన్, బీఆర్ ఎస్ వి నిజామాబాద్ జిల్లా కోఆర్డినేటర్ ఏజాస్, హకీమ్, రాచప్ప, వివిధ మండలాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ఈద్ మీలాద్-ఉన్-నభీ వేడుకలు..

రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : ప్రవక్త హజ్రాత్ మొహమ్మద్ సల్లల్లాహు అలైహివ సల్లం జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం రుద్రూర్ మండల కేంద్రంతో పాటు అక్బర్ నగర్, సులేమాన్ నగర్, గ్రామాల్లో ఈద్ మిలాద్ ఉన్ నబీ వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు.రంగు రంగుల జెండాలు చేతబుని ప్రవక్త హజ్రాత్ మొహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నామస్మరణతో గ్రామాలలో ప్రధాన వీధులు ప్రవక్త ప్రేమతో మార్మోగాయి. మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు జరగగా, మతబోధకులు ప్రవక్త మహమ్మద్ జీవిత చరిత్ర, జీవన విధానం, బోధనలను వివరించారు. శాంతి, సహనం, ప్రేమను బోధించిన ప్రవక్త సర్వమానవాళికి మార్గదర్శకుడని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రవక్త చూపిన ప్రేమ, శాంతి, దయ, సోదరభావం, సత్ప్రవర్తనా సూత్రాలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. ముస్లిం ఇండ్లలో తీపి వంటలు



చేసి ప్రతేక ప్రార్థనలు నిర్వహించి ప్రవక్త హజ్రాత్ మొహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) జన్మదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. అనంతరం మజిద్ ల నుండి శాంతి ర్యాలీలు ప్రారంభించి గ్రామ ప్రధాన వీధుల గుండా ప్రవక్త హజ్రాత్ మొహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను స్మరించుకుంటూ ర్యాలీలు ముందుకు సాగాయి. మజిద్ ల వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. చిన్నారులు ధరించిన



సంప్రదాయ వేషధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రుద్రూర్ లో ర్యాలీలో గుర్రాలు ఆకర్షణీయంగా నిలిచాయి. అక్బర్ నగర్ గ్రామస్తులు ర్యాలీ అనంతరం కోటగిరిలోని ప్రముఖ దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రుద్రూర్ ఎస్సై మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# బాన్సువాడలో ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

**ప్రధాన వీధుల గుండా ఘనంగా ర్యాలీ.**

**భారీగా పాల్గొన్న ముస్లిం సోదరులు.**

బాన్సువాడ బతుకమ్మ: బాన్సువాడ పట్టణంలో పవిత్ర మిలాద్ ఉన్ నబీ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ ర్యాలీతో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది.ర్యాలీలో చిన్నారులు, యువకులు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రవక్త మహమ్మద్ బోధించిన శాంతి, సోదరభావం, ప్రేమ, మానవత్వం, పరస్పర గౌరవం వంటి విలువలను ప్రజలకు చాటుతూ ర్యాలీ



కొనసాగింది. పలుచోట్ల నిర్వాహకులు పాల్గొన్న వారికి స్వాగతం పలికి తాగునీరు,పండ్లు, జ్యూస్ ఇతర సౌకర్యాలు కల్పించారు.పట్టణంలోని ప్రధాన కూడళ్లు, వీధుల గుండా ర్యాలీ కొనసాగడంతో పోలీసులు ప్రత్యేక బందోబస్తు



ఏర్పాటు చేశారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పోలీసు సిబ్బంది చర్యలు చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు.ం

# ఓటు వివరాలను సరిచూసుకోవాలి..

**తహసీల్దార్ పి. మారుతి**

జుక్కల్, బతుకమ్మ: జుక్కల్ మండలంలోని 30 గ్రామపంచాయతీలతో పాటు గ్రామపంచాయతీ పరిధిలోని సిద్ధాపూర్, మైలార్ పోలింగ్ బూత్‌లలో ఎస్ఐఆర్‌పై గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు జుక్కల్ తహసీల్దార్ పి. మారుతి తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి గ్రామసభలు కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ గ్రామసభల్లో బీఎల్‌వోలు ఓటరు ముసాయిదా జాబితాలో ఉన్న పేర్లను బహిరంగంగా చదివి వినిపిస్తారని తెలిపారు. అర్హులైన ఓటర్లందరూ తమ ఓటు వివరాలను సరిచూసుకోవాలని సూచించారు. అర్హులైన ఓటర్లు ఉండి జాబితాలో పేర్లు లేనివారిని గుర్తించడం జరుగుతుందని చెప్పారు. జాబితాలో పేర్లు, ఇతర వివరాల్లో తప్పులు ఉంటే సరిచేసుకునే అవకాశం ఉందని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన వారు కొత్త ఓటరుగా నమోదు చేసుకోవచ్చని తహసీల్దార్ తెలిపారు. ఇందుకోసం ఆయా రకాల దరఖాస్తు ఫారాలను నింపి అందించడం తప్పనిసరి అన్నారు. ఓటరు జాబితాలో తమ వివరాలను పరిశీలించుకోవడంతో పాటు అవసరమైన మార్పులు, చేర్పులకు సంబంధించిన దరఖాస్తులు అందజేయాలని సూచించారు. గ్రామసభల ద్వారా ఓటరు జాబితాలోని వివరాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రజలు భాగస్వాములై తమ ఓటు వివరాలను సరిచూసుకోవాలని కోరారు. గ్రామసభల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను సూచించారు. ఈ గ్రామసభలకు గ్రామ సర్పంచ్‌లు, కార్యదర్శులు తప్పక హాజరై విజయవంతం చేయాలని



తహసీల్దార్ పి. మారుతి కోరారు.

## ఎమ్మార్పీఎస్ మండల నూతన కమిటీ ఎన్నిక..



రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : రుద్రూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల నూతన కమిటీని నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ ముసాయిపేట యాదగిరి మాదిగ నాయకత్వంలో, బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జ్ సోంపూర్ పోచిరాం మాదిగ ఆధ్వర్యంలో బుధవారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా యానాపురం పోషెట్టి మాదిగ, ఉపాధ్యక్షులుగా రామసాని సాయిరాం మాదిగ, గుజ్జుల విక్రమ్ రాజు మాదిగ, సూత్ర వంశి ఏకనాథ్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా సంగరి రాజశేఖర్ మాదిగ, కార్యదర్శిగా కొల్ల శ్రీనివాస్ మాదిగ, కోశాధికారిగా గుజ్జుల లక్ష్మణ్ మాదిగలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎంఎస్ జాతీయ కోర్ కమిటీ సభ్యురాలు యమునక్క మాదిగ, ఎంఎంఎస్ జిల్లా నాయకురాలు సుధా మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## గుమ్మిర్యాల పంచాయితీకి రెడ్డి యూత్ ఆధ్వర్యంలో శవపేటిక అందజేత




ఏర్గట్ల,బతుకమ్మ: గుమ్మి ర్యాల గ్రామపంచాయతీ కార్యాలయానికి గ్రామ రెడ్డి యూత్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున శవపేటిక,( ఫ్రీజర్)ను గ్రామ సర్పంచ్ దేశ బోయిన జమున సంజీవ్ యాదవ్ కు అందజేయడం జరిగింది. ఇట్టి సందర్భంలో సర్పంచ్ జమున సంజీవ్ యాదవ్ మాట్లాడుతూ గ్రామంలో రెడ్డి యూత్ సభ్యులు సామాజిక బాధ్యతగా గ్రామంలోని ప్రజల అవసరాల కొరకు శవ పేటిక( ఫ్రీజర్ )ను అందజేయడం పట్ల రెడ్డి యూత్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా గ్రామంలో సామాజిక సేవ చేయడంలో మీ యొక్క భాగస్వామ్యం ఇలాగే కొనసాగాలని యూత్ సభ్యులనూ కోరడం జరిగింది. అదే విధంగా గుమ్మిర్యాల గ్రామంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నివారిం చడం లో తమ యొక్క భాగస్వామ్యం కావాలని సర్పంచ్ జమున సంజీవ్ కోర గా గ్రామ రెడ్డి యూత్ సభ్యులు పూర్తిగా మద్దతు ఇస్తామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేశ బోయిన జమున సంజీవ్ యాదవ్, ఉప సర్పంచ్ జైడి కిషోర్, పంచాయితీ కార్యదర్శి రామకృష్ణ,కారోబార్ మారుతి, మరియు రెడ్డి యూత్ అధ్యక్షుడు సంఘ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపేట్‌లో ఘనంగా వన మహోత్సవం.

**మొక్కలు నాటిన సర్పంచ్, వార్డు సభ్యులు.**



బాన్సువాడ బతుకమ్మ : కామారెడ్డి జిల్లా ఇబ్రహీంపేట్ గ్రామంలో బుధవారం సర్పంచ్ సంధ్య రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌తో పాటు స్థానిక నాయకులు, వార్డు సభ్యులు కలిసి గ్రామంలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పచ్చదనం, పరిశుభ్రతతో గ్రామాలను ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా ఇంటి ఆవరణలో కనీసం ఐదు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పండరి, వార్డు సభ్యులు చిట్టి శివకుమార్, చిన్నోళ్ల మోహన్, బర్మల లక్ష్మణ్, స్థానిక నాయకులు బోయిని అంబయ్య, వీరబోయిన సాయిలు, చిక్క అశోక్, చాకలి హనుమాన్లు, యువకులు దేగ్లూరి సురేష్, గంజి హరీష్, సింగారం శివగౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ కాశిరాం, అంగన్‌వాడీ కార్యకర్తలు శివగంగా, సరిత, అనురాధ, ఆశా కార్యకర్త సవిత, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీర్కూర్ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడికి ఘన సన్మానం



బాన్సువాడ బతుకమ్మ : కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా ఎన్నికైన సర్పంచ్ అరిగే ధర్మతేజకు బుధవారం ఘన సన్మానం జరిగింది. బాన్సువాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యాల యంలో నియోజకవర్గ నాయకుడు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ ధర్మతేజను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సంద ర్భంగా షేక్ జుబేర్ మాట్లాడుతూ.. బీర్కూర్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ధర్మతేజ గ్రామాల అభివృద్ధికి కృషి చే యాలని ఆకాంక్షించారు. సర్పంచ్‌లను సమన్వయం చేసుకుం టూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్య క్రమంలో పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని ధర్మతేజకు శుభాకాంక్షలు తెలిపారు.

### భద్రాచలం ఎక్సైజ్ సీఐ రహిమున్నీసా బేగం సస్పెండ్..




భద్రాచలం, బతుకమ్మ :గంజాయి కేసులో పట్టుబడిన నిందితుడు పారి పోయిన ఘటనలో రిమాండ్ రిపోర్ట్ ( పంచనామా )మార్చినం దుకు సీఐ పై వేటు వేసిన ఉన్నతాధికారులు. ఆగష్టు 4 న గంజాయి పట్టుకున్న కేసులో నిందితులను స్టేషన్‌లో అప్పగిం చగా, ఒక నిందితుడు పరారీ అయ్యారు. పంచనామా మార్చి ఒక నిందితుడిని మాత్రమే కోర్టులో హాజరుపరిచినభద్రాచలం ఎక్సైజ్ సీఐ రహీమున్నిసా బేగం, కానిస్టేబుల్ రవికుమార్. పంచనామా, ఎఫ్ఐఆర్ అంశాలపై లోతుగా విచారించి సస్పెండ్ చేసిన ఉన్నతాధికారులు.

## పట్టపగలే చోరీ...

### బంగారం, వెండి, నగదు అపహరణ...



చందూర్, బతుకమ్మ న్యూస్ : చందూర్ మండలం కారేగాం తండాలో పట్టపగలే చోరీ జరిగింది. ఇంటి యజమాని గొళ్ళెం వేసి పక్కింటికి వెళ్ళింది. వచ్చి చూసే వరకు బీరువ తాళం పగిలి ఉంది. చోరి జరి గిందని గమనించిన ఇంటి యజమాని బీరువాలో ఉన్న 2.5 తులాల బంగారం, 28 తులాల వెండి ఆభరణాలు, లక్ష వరకు నగదు ఎత్తుకెల్లి నట్లు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఇంటి యజమాని అనిత ఫిర్యాదు ఇవ్వడంతో పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. చోరీ ఘటన అక్కడ ఉన్న సీసీ కెమె రాలలో దృశ్యాలు నమోదు అయ్యాయి. పోలీసులు వాటి ఆధారంగా దొంగలను గుర్తించి, పట్టుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు ఎస్సై రాజు తెలిపారు.

### అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై ఫిర్యాదు




ఇందల్వాయి,బతుకమ్మ :భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న గ్రహీత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసి దళిత జాతిని అవమానపరిచిన వ్యక్తిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఇందల్వాయి మండలానికి చెందిన దళితులు ఎస్సై భూక్య సుమలతకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు, అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసి లబ్ధి పొందాలనుకుంటే దళిత సమాజం చూస్తూ ఊరుకోదని హెచ్చ రించారు, అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, మండల జిల్లా వ్యాప్తంగా దళితులు పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించడం ఖా యమని ఈ సందర్భంగా దళిత నాయకులు గుర్తు చేశారు, ఈ కార్యక్రమంలో దళిత నాయకులు అంబేద్కర్ వివర సంఘం మండల అధ్యక్షులు కిష్టయ్య, గంగరాజం, పాశం కుమార్, దేవరాజ్, కరోబార్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏర్గట్లలో మండల సమాఖ్య మహాజన సభ నిర్వహణ

ఏర్గట్ల,బతుకమ్మ: మండల మహిళా సమాఖ్య వార్షిక మహాజన సభను ఏర్గట్ల లో స్థానిక రైతు వేదికలో నిర్వహించారు. ప్రభుత్వం అందించే పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని మహిళా సంఘాల ద్వారా అందించే రుణాలను వినియోగించుకొని ఆర్థికంగా ఎదగాలని ఏపిఎం కుంట గంగాధర్ పేర్కొన్నారు. ఓపెన్ స్కూల్ విధానంలో మహిళా సంఘ సభ్యులకు పదవ తరగతి మరియు వన్ సిట్టింగ్ విధానంలో ఇంటర్మీడియట్ పరీక్షలకు ఈ నెలాఖరులోగాఫీజు చెల్లించి పరీక్షలు రాయవచ్చని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్కూల్ యూనిఫార్మ్ నాణ్యతతో తయారు అయ్యేలా చూడాలని, ప్రతి మహిళా సంఘం తీసుకున్న రుణాలను 100% తిరిగి చెల్లించేలా చూడాలని కోరారు. ఇందుకు గ్రామ సమాఖ్యలలో నూతనంగా ఎన్నికైన ప్రతినిధులు కృషి చేయాలని సూచించారు. ప్రతి గ్రామ సమాఖ్యలో కనీసం ఇద్దరు రైతుల చేత ఫారం పాండ్స్ నిర్మించేలా ప్రోత్సహించాలని ఇందుకు ప్రభుత్వం ద్వారా రెండు లక్షలకు పైగా ఆర్థిక



సహాయం పూర్తి ఉచితంగా అందించడం జరుగుతుందని ఏపీవో విద్యానంద్ పేర్కొన్నారు. ఏర్గట్ల మహిళా సమాఖ్య బ్యాంకు లింకేజీ మరియు స్త్రీ నిధిలో జిల్లాలోనే అగ్రస్థానంలో ఉందని ఇందుకు స్థానిక ఏపిఎం కుంట గంగాధర్ తోపాటు సీసీ రవికుమార్, 13 మంది వివోఏల కృషి ఎంతగానో ఉందని ఎన్నికల అధికారిగా హాజరైన కమ్మర్పల్లి ఐకెపి ఏపిఎం కిరణ్ కుమార్ పేర్కొన్నారు.

**(అలరించిన అష్టగంగాధర్)**

ఐకెపి జిల్లా కల్చరల్ కోఆర్డినేటర్ అష్టగంగాధర్ ముఖ్యఅతిథిగా హాజరై తన గాన కళా ప్రదర్శనతో కార్యక్రమాన్ని ఉర్రూతలూగించారు. పసుపు ప్రాధాన్యతను వివరించే పాటతో పాటు మహిళా సంఘాల కార్యకలాపాల పైన కూడా పలు ఆటపాటలు నిర్వహిస్తూ చక్కని గేయాలపనతో సమావేశానికి హాజరైన మహిళలను మంత్రముగ్ధుల్ని చేశారు.

**(నూతన కార్యవర్గం ఎన్నిక)**

మండల మహిళా సమాఖ్య నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా కుందెనలక్ష్మి,ఉపాధ్యక్షురాలిగా దోమచందా లావణ్యప్రధాన కార్యదర్శిగా ఎర్గట్ల లావణ్య, సహాయ కార్యదర్శిగా గోదావరి, కోశాధికారిగా గంగజమున, ఈసీ ప్రతినిధిగా దేవాయి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సీసీలు భలేరావు రవికుమార్, నవీన్, పీరియా, స్త్రీ నిధి అసిస్టెంట్ మేనేజర్ సరస్వతి,మండల సమాఖ్య సిబ్బంది సుప్రియ, జాహిద, గ్రామ సమాఖ్యల అధ్యక్షురాల్లు వివోఏలు సిఆర్పిలు హాజరయ్యారు.

# ఎస్సీ, ఎస్టీ కమ్యూనిటీ హాళ్ల ఏర్పాటుకు ప్రత్యేక చొరవ

### మంత్రి అడ్లూర్ లక్ష్మణ్‌ను కలిసిన ఎమ్మెల్యే మదన్ మోహన్



ఇందులో భాగంగా నియోజకవర్గంలోని గ్రామాల్లో కమ్యూనిటీ హాళ్ల ఏర్పాటు కోసం ప్రత్యేకంగా మంత్రి అడ్లూర్ లక్ష్మణ్ ను కలిసి సమస్యను వివరించారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని 8 మండలాల్లో ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలకు గ్రామస్థాయిలో కమ్యూనిటీ హాళ్లు అవసరమని ఎమ్మెల్యే మదన్ మోహన్ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు, సమావేశాలు, వివిధ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించుకునేందుకు ఈ కమ్యూనిటీ హాళ్లు ఎంతగానో ఉపయోగపడ తాయని వివరించారు. ప్రతి మండలంలోని అవసరమైన గ్రామాలను గుర్తించి కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు ఇవ్వాలని ఎమ్మెల్యే మదన్ మోహన్ మంత్రిని కోరారు. నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఉపయోగపడే ఈ మౌలిక సదుపాయాల కోసం ప్రత్యేకంగా మంత్రి స్థాయిలో చర్యలు తీసుకునేలా ఎమ్మెల్యే చొరవ చూపారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ వినతిపై మంత్రి అడ్లూర్ లక్ష్మణ్ సానుకూలంగా స్పందించి, ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని అవసరాలను పరిశీలించి కమ్యూనిటీ హాళ్ల ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలకు సమానంగా మౌలిక సదుపాయాలు అందేలా, వారి అవసరాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే మదన్ మోహన్ పేర్కొన్నారు

# ఏఐకేఎంఎస్ రాష్ట్ర మహాసభను విజయవంతం చేయండి

### జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ తెలంగాణ 9వ రాష్ట్ర మహాసభలు సెప్టెంబర్ 8,9 న మంచిర్యాల పట్టణంలో జరుగుతున్నాయని అట్టి మహాసభకు అధిక సంఖ్యలో రైతులు,రైతుకూలీలు హాజరై విజయం విజయవంతం చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య కోరారు.

మహాసభ పోస్టర్లు కరపత్రాలు ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో తేదీ బుధవారం అర్సపల్లిలోని కచేరిలో జిల్లా ఉపాధ్యక్షులు బి సాయిలు తో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భూమయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం భారత వ్యవసాయ రంగాన్ని బలిపీఠంపై నిలబెట్టుతుందని రైతుని వ్యవసాయంలో నిలబెట్టలేకపోతున్నారాని వరన్నారు. తీవ్ర సంక్షోభంలోకి వ్యవసాయం నిట్టబడుతున్నఈ తరుణంలో అఖిలభారత రైతు కూలీ సంఘం తన 9వ మహాసభను జరుపుకుంటుందని అన్నారు. అమెరికాతో చేసుకున్న స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం పేరున ఆ దేశ ఆహార ఉత్పత్తులను మనదేశంలోకి ఎలాంటి సుంకలు లేకుండా దిగుమతి అవుతుంటే మన దేశ సరుకులు ఎగుమతి చేస్తే విపరీతమైన సుంకాలు విధిస్తారట. ఇది మన దేశ రైతులను కుదేలు చేసే విధానాలు. కష్టపడి పండించిన రైతు పంటకు కనీసం మద్దతు ధర చట్టాన్ని కేంద్రంలో తేలేకపోతున్న మోడీ ప్రభుత్వం,పంటలకు వాడేఅన్ని రకాల ఎరువులను పెంచేసి రైతు నడ్డి విరుస్తుందని అయన ఆవేదన వ్యక్తం చేశారు. అంతిమంగా రైతులను తమ భూముల నుండి బేదకలు చేసి అట్టి భూములను కార్పొరేట్ సంస్థలకు ముఖ్యంగా ఆదానీ,అంబానీలకు కట్టబెడుతున్నారని వారన్నారు. నకిలీ విత్తనాలు-- ఎరువుల సమస్యలు, పంటలకు సరైన మార్కెట్




సౌకర్యాలు లేకపోవడం వల్ల రైతులు నష్టపోతున్నారని తెలిపారు. మరోవైపు వ్యవసాయ కూలీలకు ఏడాది పొడవునా ఉపాధి లభించకపోవడంతో కుటుంబాలను పోషించుకోవడం కష్టంగా మారిందన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. రైతులకు రక్షణ కల్పించే విధానాల స్థానంలో కార్పొరేట్ సంస్థలకు అనుకూలమైన విధానాలను అమలు చేస్తూ వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టిందని ఆరోపించారు. రైతులకు రుణభారం, పంట నష్టాలు, గిట్టుబాటు ధరల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతులు, వ్యవసాయ కూలీల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని అన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని, పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, రైతు రుణభారాన్ని తగ్గించేందుకు సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీలకు ఉపాధి, కనీస వేతనాలు, భూమి మరియు నివాస హక్కులు కల్పించడంతో పాటు గ్రామీణ పేదలకు సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులు, వ్యవసాయ కూలీలు, గ్రామీణ పేదల సమస్యలపై ఐక్యంగా పోరాడేందుకు సెప్టెంబర్ 8,9 న మంచిర్యాలలో జరిగే ఏఐకేఎంఎస్ రాష్ట్ర 9వ మహాసభలు కీలక వేదికగా నిలుస్తాయని ఈ సభలో రాబోయే రోజులలో రైతాంగ ఉద్యమాన్ని నిర్మించేందుకుగాను తగిన కర్తవ్యాలను, ప్రణాళికను రూపొందించుకుంటామని వారు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజాతంత్రవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి సాయిలు, కే గోపాల్,ఎం లింబాద్రి,బెండ ప్రవీణ్, హైబద్ దాసు, లక్ష్మణ్, సాకలి నారాయణ, కూచాద్రి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఎథిక్స్ కమిటీపై రాజకీయ కక్ష సాధింపు ఆరోపణలు

హైదరాబాద్, బతుకమ్మ :రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలపై ప్రశ్నించే ప్రతిపక్ష బీఆర్ఎస్ శాసనసభ్యుల గొంతు నొక్కేందుకు ఎథిక్స్ కమిటీలు, విచారణ కమిటీల పేరుతో తీవ్ర రాజకీయ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

గురువారం తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యేలు ముఠా గోపాల్ ,పాడి కౌశిక్ రెడ్డి ,డాక్టర్ కె .సంజయ్ ,అనిల్ జాదవ్ ,మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో అయన మాట్లాడారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రవర్తనపై చర్చించి చర్యలు సిఫారసు చేసేందుకు ఈ నెల 29న ఎథిక్స్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసినట్లు తనకు అసెంబ్లీ సెక్రటేరియట్ నుంచి నోటీసు వచ్చిందని వేముల తెలిపారు. అయితే, సభలో కౌశిక్ రెడ్డి వ్యవహారాన్ని ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేస్తున్నట్లు ప్రకటించిన సమయానికి అసెంబ్లీలో ఎథిక్స్ కమిటీయే మనుగడలో లేదని ఆయన ఎత్తిచూపారు. అసలు కమిటీయే లేనప్పుడు సబ్జెక్టును దానికి ఎలా రిఫర్ చేస్తారని, దీన్నిబట్టే కౌశిక్ రెడ్డిపై ముందస్తు వ్యూహంతో కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని స్పష్టమవుతోందని పేర్కొన్నారు.

శాసనసభలో జరిగిన ఘటనపై వాస్తవాలను వివరిస్తూ--- గత ప్రభుత్వ విధివిధానాలపై కడియం శ్రీహరి విమర్శలు గుప్పిస్తున్న క్రమంలో, గతంలో మీరు కూడా అదే ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు కదా, ఇప్పుడు మీది ఏ పార్టీ అని కౌశిక్ రెడ్డి ప్రశ్నించారని వేముల తెలిపారు. పార్టీ ఫిరాయించిన తమ అనైతికత బట్టబయలవుతుందన్న భయంతో, ఇతర ఫిరాయింపుదారులను ఎవరూ ప్రశ్నించకుండా ఉండేందుకే కౌశిక్ రెడ్డిపై ప్రభుత్వం ఎథిక్స్ కమిటీ డ్రామాను తెరపైకి తెచ్చిందని ఎమ్మెల్యే విమర్శించారు.

ఎథిక్స్ కమిటీ నిబంధనలు కేవలం ప్రతిపక్ష సభ్యులకే వర్తిస్తాయా? నిండు శాసన సభలో ముఖ్యమంత్రి తో సహా అనుచిత ప్రవర్తన చేసిన మంత్రులు అధికార కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు ఎథిక్స్ కమిటీ వర్తించదా అని ప్రశ్నించారు.
నిండు శాసనసభలో ఎమ్మెల్యే దానం నాగేందర్ రౌడీలా ప్రవర్తిస్తూ, బీఆర్ఎస్ సభ్యులను అత్యంత అసభ్య పదజాలంతో దూషిస్తూ "తోలు తీస్తా", "బయట తిరగనివ్వను" అంటూ బెదిరింపులకు దిగారు.
లి ఎమ్మెల్యే శామ్యూల్ సభలోనే "పది కత్తులు లేస్తే తలలు తెగుతాయి, కత్తుల కోలాటం ఆడుతాం" అంటూ సభ్యుల ప్రాణాలకే ముప్పు తెచ్చేలా మాట్లాడారు.ఎమ్మెల్యే శంకర్, మంత్రి పొన్నం ప్రభాకర్ సభలో చేసిన అసభ్య సైగలు, అనుచిత చేష్టలు రాష్ట్ర ప్రజలందరు చూసారు.
లి శాసనసభలోనే తోటి సభ్యులను బహిరంగంగా చంపేస్తామని బెదిరించిన కాంగ్రెస్ ప్రజాప్రతినిధులపై ఎథిక్స్ కమిటీ ఎందుకు చర్యలు తీసుకోలేదని, అప్పుడు కమిటీ కళ్లు ఎక్కడ పెట్టుకుందని వేముల నిలదీశారు.

శాసనసభ నాయకుడిగా హుందాగా వ్యవహరించాల్సిన ముఖ్యమంత్రి, సభలో వీధి రౌడీలా భాషను ఉపయోగించారని వేముల ప్రశాంత్ రెడ్డి ఆరోపించారు.
"బోర్ల వేసి పండబెట్టి కొడతాం", "మా దగ్గర కండలు తిరిగినోళ్లు ఉన్నారు" అంటూ ముఖ్యమంత్రి మాట్లాడిన మాటలను గుర్తు చేసారు.అసెంబ్లీలో ప్రజాప్రతినిధులనుద్దేశించి అత్యంత హేయమైన పదజాలం ("బద్వే") వాడటం చూసి, సీనియర్ సభ్యులు అక్బరుద్దీన్ ఓవైసీ సైతం తలపట్టుకున్న విషయాన్ని గుర్తుచేశారు. విధి నిర్వహణలో ఉన్న మహిళా జర్నలిస్టులను ఉద్దేశించి "గుడ్డలు ఊడదీసి కొడతాం" అని మాట్లాడిన తీరు ముఖ్యమంత్రి విచక్షణారాహిత్యానికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ హోం మంత్రి, విద్యాశాఖ మంత్రిగా సేవలందించిన సీనియర్ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డిపై "ఆమె మాటలు వింటే జూబ్లీ బస్టాండ్‌లో అడుక్కోవాల్సి వస్తుంది" అంటూ చేసిన వ్యాఖ్యలు మహిళా లోకాన్ని అవమానించడమేనని స్పష్టం చేశారు. దానం నాగేందర్, ఇతర కాంగ్రెస్ సభ్యులు ప్రతిపక్ష సభ్యులను హెచ్చరిస్తూ మాట్లాడిన తీరుపై ఎథిక్స్ కమిటీ ఎందుకు మౌనం వహిస్తోందని ప్రశ్నించారు.

ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ దేశమంతా రాజ్యాంగ ప్రతిని చేతిలో పట్టుకుని తిరుగుతూ రాజ్యాంగాన్ని కాపాడాలని ఉపన్యాసాలు ఇస్తుంటే, తెలంగాణలో ఆయన పార్టీ ముఖ్యమంత్రి స్వయంగా రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతూ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు రక్షణ కల్పిస్తున్నారని ఎద్దేవా చేశారు. "ఢిల్లీలో రాజ్యాంగ రక్షణ -- గల్లీలో రాజ్యాంగ భక్షణ" అన్న చందంగా కాంగ్రెస్ ద్వంద్వ నీతి వ్యవహరిస్తోందని విమర్శించారు. .ఎథిక్స్ కమిటీ నైతికత ను మంటగలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అధికార పార్టీ ఎమ్మెల్యేలపై తక్షణమే చర్యలు చేపట్టాలని వేముల ప్రశాంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్వయంగా "పైనున్నోడు లక్షల కోట్లు తింటున్నాడు.. ఇందిరమ్మ ఇళ్లు కట్టుకున్న పేదలకు ఇచ్చేందుకు ప్రభుత్వానికి పైసల్లేవు" అని వ్యాఖ్యానించారని ప్రశాంత్ రెడ్డి గుర్తుచేశారు. ఈ 'పైనోడు' ముఖ్యమంత్రే కాదా అని ప్రశ్నించిన ఆయన, దమ్ముంటే రాజగోపాల్ రెడ్డి చేసిన ఆరోపణలపై విచారణ కమిషన్ వేయాలని సవాల్ విసిరారు.మేఘా రెడ్డి డబ్బులు ఇచ్చి టికెట్ తెచ్చుకున్నారని సీనియర్ కాంగ్రెస్ నేత చిన్నారెడ్డి ఆరోపించారని, అప్పట్లో పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్ రెడ్డికే ఆ డబ్బులు ముట్టాయన్నది బహిరంగ రహస్యమని పేర్కొన్నారు. పీసీసీ పదవిని సైతం రేవంత్ రెడ్డి ఢిల్లీ హైకమాండ్‌కు డబ్బులు ఇచ్చే తెచ్చుకున్నారని గతంలో రాజగోపాల్ రెడ్డి పేర్కొన్న విషయాన్ని గుర్తుచేశారు.

మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మిత స్వయంగా ముఖ్యమంత్రి సోదరుడిపై ప్రత్యక్ష అవినీతి ఆరోపణలు చేశారని ప్రశాంత్ రెడ్డి తెలిపారు. ఎలాంటి ఉద్యోగులు, వ్యాపార టర్నోవర్ లేని 'టెస్టాక్' అనే షెల్ కంపెనీకి రూ. 200 కోట్ల విలువైన భూమిని కేవలం రూ. 7 కోట్లకే కట్టబెట్టారని మాజీ మంత్రి కేటీఆర్ బయటపెట్టిన విషయాన్ని ప్రస్తావించారు.అంతేకాకుండా, ముఖ్యమంత్రికి సన్నిహితుడైన ఒక నాయకుడు పారిశ్రామికవేత్త కణతపై తుపాకీ పెట్టి బెదిరించి వసూళ్లకు పాల్పడ్డారని సుస్మిత వెల్లడించారని, దీనిపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించే ధైర్యం ప్రభుత్వానికి ఉందా అని నిలదీశారు.
జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి రెవెన్యూ శాఖలో 30 శాతం కమిషన్లు నడుస్తున్నాయని స్పష్టం చేశారని పేర్కొన్నారు.ప్రభుత్వం నుంచి రిటైర్మెంట్ బెనిఫిట్స్ రావాలంటేనే 10 శాతం కమిషన్ డిమాండ్ చేస్తున్నారని విశ్రాంత ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.గత కేసీఆర్ ప్రభుత్వం లక్షలాది ఉద్యోగాల కల్పన కోసం రూ. 10-12 వేల కోట్లు వెచ్చించి 14,000 ఎకరాలను సేకరించి ఫార్మా సిటీ ప్రాజెక్టును తెస్తే, ప్రస్తుత ప్రభుత్వం దాన్ని పక్కనపెట్టి 'ఫ్యూచర్ సిటీ' పేరిట పల్లీ-బఠానీలు అమ్మినట్లు భూములను అమ్ముకుంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోందని విమర్శించారు.
40-50 ఏళ్ల క్రితం కష్టపడి భూములు, ప్లాట్లు కొనుక్కుని ఇళ్లు నిర్మించుకున్న పేద, మధ్యతరగతి



ప్రజల ఆస్తులను2026 సైతం సెక్షన్ 22-ఏ నిషేధిత జాబితాలో చేర్చి ప్రభుత్వం నిలువునా వేధిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.దాదాపు కోటి 20 లక్షల ఎకరాల ఆస్తులను నిషేధిత జాబితాలో పెట్టి, ఆ జాబితా నుంచి పేర్లు తొలగించాలంటే డబ్బులు ఇవ్వాలంటూ కాంగ్రెస్ బ్రోకర్లు, ఏజెంట్లు కరీంనగర్, వరంగల్, హైదరాబాద్‌లలో ప్రజలపై పడి దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. ఈ అన్యాయంపై బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీష్ రావు తీవ్ర పోరాటం చేస్తున్నారని తెలిపారు.హైడ్రా పేరుతో పేదలు నిర్మించుకున్న 30, 50, 100 గజాల చిన్న ఇళ్లను, గుడిసెలను దౌర్జన్యంగా కూల్చివేస్తూ కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారని దుయ్యబట్టారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న మంత్రులు, సీఎం బంధువుల అక్రమ నిర్మాణాలను వదిలేసి, ప్రైవేటు విల్లా యజమానులను బెదిరించి భారీగా వసూళ్లకు పాల్పడుతున్నారని మండిపడ్డారు.

సభ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డితో పాటు అధికార పార్టీ నేతలు దానం నాగేందర్,మందుల సామెలు, వీర్లపల్లి శంకర్,మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు ప్రవర్తించిన తీరుపై వీడియో రికార్డులు ఉన్నాయని, ముందుగా వారిపై ఎథిక్స్ కమిటీ చర్చించి చర్యలు సిఫారసు చేయాలని స్పష్టం చేశారు.ఆ తర్వాతే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అంశాన్ని పరిశీలించాలని, కౌశిక్ రెడ్డి పక్కనే కూర్చున్న తనకు ఎలాంటి తప్పు కనిపించలేదని పేర్కొన్నారు.నైతిక విలువలు, నిబంధనలు కేవలం ప్రతిపక్షాలకే కాకుండా అధికార పక్షానికి కూడా వర్తిస్తాయని గుర్తుంచుకోవాలని వేముల ప్రశాంత్ రెడ్డి హితవు పలికారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాలపై కక్షసాధింపు చర్యలు మానుకుని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి పాలనపై దృష్టి సారించాలని హెచ్చరించారు. అసెంబ్లీ వేదికగా ప్రజా సమస్యలన్నింటిపై గళమెత్తి ప్రభుత్వాన్ని ఎండగడతామని ఆయన స్పష్టం చేశారు

# మాజీ సర్పంచ్ వెంకటేష్ హత్య ఘటనను రాజకీయాలకు వాడుకోవద్దు..

**- మాజీ డీసీసీబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి పై కేసు నమోదు చేయాలి..**

**- బీఆర్ఎస్ పార్టీ నాయకుల డిమాండ్...**

రుద్రూర్ (వర్ని), బతుకమ్మ న్యూస్ : తగిలేపల్లి మాజీ సర్పంచ్ వెంకటేష్ హత్య ఘటనను రాజకీయాలకు వాడుకోవద్దని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నాయకులు బుధవారం వర్ని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వర్ని మండలం తగిలేపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వెంకటేష్ హత్య ఘటనలో పోచారం భాస్కర్‌రెడ్డి రాస్తారోకో నిర్వహించడంతో పాటు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు బాజిరెడ్డి గోవర్ధన్‌పై విమర్శలు చేయడం, దిష్టిబొమ్మ దహనం చేయడాన్ని బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా తప్పుబట్టారు. బాజిరెడ్డికి ఎలాంటి సంబంధం లేకపోయినప్పటికీ సమస్యను పక్కదారి పట్టించే విధంగా భాస్కర్‌రెడ్డి విమర్శలు చేశారని ఆరోపించారు. హత్యకు పాల్పడిన వ్యక్తి కూడా పోచారం శ్రీనివాస్‌రెడ్డి అనుచరుడేనని వారు పేర్కొన్నారు. సున్నితమైన అంశాన్ని రాజకీయ మనుగడ కోసం ఉపయోగించుకోవడంతో పాటు ప్రజలను



రెచ్చగొట్టేలా వ్యవహరిస్తున్న భాస్కర్‌రెడ్డి పై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. వెంకటేష్ హత్య ఘటనను రాజకీయాలకు వాడుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## నేపాల్‌లో వరద భీభత్సం

### వందల మంది గల్లంతు

వెబ్ డెస్క్, బతుకమ్మ :నేపాల్ లో ఆకస్మిక వరదల బీభత్సాన్ని సృష్టించాయి. బుధవారం అత్యంత భయానకంగా బీభత్సంగా క్షణాల వ్యవధిలో ఈ భవనంలోని వందలాదిమంది యాత్రీకులు కొట్టుకుపోయిన దారుణమిది. వీరిలో భారతీయులు కూడా ఉన్నట్టు తెలుస్తోంది. 300 మంది భారతీయుల బృందం కైలాస మానస సరోవర్ యాత్రకు బయలుదేరి పోతున్నారు. వీరంతా టిబెట్ సరిహద్దుల్లో నేపాల్ లోని ఈ టూరిజం బోర్డు కార్యాలయంలో ఆశ్రయం పొందారు. ఇందులో 300 మంది భారతీయులు కైలాష్ మానస్ యాత్ర కోసం పోయేవాళ్ళు ఉన్నారు..ఈ ఏరియాలోని ఈ భవనంలో బస చేశారు. ఒక్కసారిగా కొండంత ఎత్తులో ముంచుకొచ్చిన వరద ప్రవాహం




ఆ భవనాన్ని కూడా ముంచెత్తింది. ఈ భవనంలోనే భారతీయ యాత్రికులు ఉన్నారు. వారి ఆచూకీపై తీవ్రమైన ఆందోళన చెందుతున్నారు. పలువురు విదేశీ యాత్రికలు కూడా అక్కడే ఉన్నారని తెలుస్తోంది. ప్రస్తుతం ఆ ప్రాంతానికి పోయేందుకు వీలు కావడం లేదు . అందువల్ల వారు ఆచూకీ కూడా తెలియకుండా అల్లాడిపోతున్నారు.

## తెలంగాణ భవన్‌లో ప్రత్యేక హెల్ప్ లైన్

హైదరాబాద్, బతుకమ్మ:నేపాల్‌లో నెలకొన్న వరద పరిస్థితుల నేపథ్యంలో అక్కడ చిక్కుకున్న లేదా ఇబ్బందులు ఎదుర్కొంటున్న తెలంగాణ వాసులకు సహాయం అందించేందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ప్రత్యేక హెల్ప్‌లైన్, సమన్వయ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది.నేపాల్‌లోని పరిస్థితులను తెలంగాణ ప్రభుత్వం నిశితంగా పర్యవేక్షిస్తూ, కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ (విజూా), ఖాట్మండులోని భారత రాయబార కార్యాలయం, ఇతర సంబంధిత అధికారులతో నిరంతరం సమన్వయం చేస్తోంది. నేపాల్‌లో ఉన్న తెలంగాణ వాసులతో సంప్రదింపులు జరపలేకపోతున్న కుటుంబ సభ్యులు



హెల్ప్‌లైన్‌ను సంప్రదించవచ్చు. సహాయం కోసం సంబంధిత వ్యక్తి పేరు, పాస్‌పోర్ట్ వివరాలు, మొబైల్ నంబర్, ప్రస్తుతం/చివరిగా తెలిసిన ప్రాంతం, టూర్ ఆపరేటర్, కుటుంబ సభ్యుల సంప్రదింపు వివరాలను అందించాలి. హెల్ప్‌లైన్ నంబర్లు:
శ్రీమతి వందన: 9871999044
శ్రీ సి. హెచ్. చక్రవర్తి: 9949351270
శ్రీ జి. రక్షిత్ నాయక్: 9618597969
హెల్ప్‌లైన్‌కు అందే విజ్ఞప్తులను ప్రాధాన్యతా ప్రాతిపదికన సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి అవసరమైన సహాయం అందేలా తెలంగాణ ప్రభుత్వం సమన్వయం చేస్తుంది. పరిస్థితిని తెలంగాణ ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తోంది.

## బాల్కొండలో గంజాయి గాటు

**గంజాయి విక్రయిస్తున్న ఒకరి అరెస్ట్**

**డీ అడిక్షన్‌కు గంజాయి సేవించినా 31 మంది యూత్**

బాల్కొండ, బతుకమ్మ :బాల్కొండ మండలం లో గంజాయి గాటు గుప్పు మంటుంది. బుధవారం ఒక్కరోజే గంజాయి విక్రేత తో పాటు గంజాయి సేవిస్తున్న వారిని బాల్కొండ పోలీస్ లు పట్టుకున్నారు.వన్నెల్ బి వరద కాలువ గట్టు పైన కొంతమంది చేరి గంజాయి తాగుతున్నారు అనే సమాచారం మేరకు బాల్కొండ పోలీసులు దాడి చేసారు. అక్కడ 18 మంది గంజాయి తాగుతూ పట్టుబడగా ఒకడు వారికి గంజాయి విక్రయించేందుకు రాగా వారందరినీ పట్టుకొని విచారించారు.ఒక వ్యక్తి వద్ద 40 గ్రాముల ఎండు గంజాయి, చిన్న చిన్న జిప్ లాక్ కవర్లకి సంబంధించిన ప్యాకెట్ , ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకోవడం జరిగింది. మిగతా 18 మంది అందరికీ గంజాయి తాగే వారిని పట్టుకోవడం జరిగింది. గంజాయి విక్రయించే వ్యక్తిని రిమాండ్ తరలించి గంజాయి కి బానిస అయినటువంటి మిగతా వారిని డి అడిక్షన్ సెంటర్లకు పంపుతామని ఎస్ఐ తెలిపారు.వీరందరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. బాల్కొండ లోని మల్లన్న గుట్ట దగ్గర గంజాయి తాగుతున్న నమ్మదగ్గ సమాచారం మేరకు బాల్కొండ పోలీసు రైడ్ చేశారు. అక్కడ గంజాయి తాగుతున్న 13 మందిని పట్టుకొని వారిని డి అడిక్షన్ సెంటర్ లకు పంపే దిశగా వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.